


**సర్పంచ్ ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 01 డిసెంబరు , 2025 | పేజీలు : 04


# నిధుల కోసం నిలదీస్తా

### తెలంగాణ పెండింగ్ సమస్యలు పార్లమెంట్లో వినిపిస్తా

### కీలకమైన దేశ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తాం

### భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి :** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయమై నేటి నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో మోడీ సర్కార్‌ను నిలదీస్తానని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామ ల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల 1 నుంచి 19 వరకు జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ సమస్యలను సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి బలంగా లేవనెత్తనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు రాష్ట్రానికి రావలసిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన ప్రాజెక్టులకు కావలసిన నిధులు, వాటి అనుమతులు, విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావలసిన న్యాయమైన హక్కులకు సంబంధించి పెండింగ్ సమస్యలను ప్రధాని మంత్రి మోడీకి మొదలుకొని సంబంధిత కేంద్ర మంత్రులకు పలుమార్లు వేరు వేరుగా వినతి పత్రాలను అందజేశామన్నారు. అయినప్పటికీ తెలంగాణకు న్యాయపరంగా రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చేస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ శీతాకాల సమావేశంలో పార్లమెంటు వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి సాధన కోసం కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్యాబినెట్ మంత్రులు 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని త్రీ మిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి నిర్ణయం తీసుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్ర జిఎస్‌డిపిని పెంచడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తున్నారు. ఇందులో బాగంగానే రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్ మూసీ రీజువెనేషన్, పట్టణ స్థానిక సంస్థలకు అర్బన్ చాలెంజ్ ఫండ్, కొత్త రైల్వే మార్గాలు,వరంగల్, కొతగూ డెం, పెదపల్లి విమానాశ్రయాల ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక అనుమతుల గురించి ప్రత్యేకంగా లేవనెత్తుతున్న ట్లు వెల్లడించారు. కేవలం 15రోజులు మాత్రమే ఉన్న ఈ చి న్న సెషన్లో, తెలంగాణ ప్రయోజనాలు, ప్రజా సమస్యలను అన్ని ప్రతిపక్ష పార్టీలతో కలిసి బలంగా వినిపిస్తామన్నారు. ఇండియా కూటమి తరపున, కాంగ్రెస్ ఎన్నికల సంస్కరణలు కోరుతూ, ప్రభుత్వ ప్రాధాన్యత బిల్లులను ప్రతిఘటిస్తామన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఓటర్ లిస్టు ఎస్‌ఐఆర్‌లో లోపాలు, రాజకీయ జోక్యంపై ప్రస్తావిస్తామన్నారు. మోడీ సర్కార్ అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీని అమలుపరచని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ఉన్న ఉపాధిని ఊడగొడుతున్నదని మండిపడ్డారు. గత 10 సంవత్సరాలకు పైగా కేంద్రంలోని బిజెపి పాలనలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను ఈ సెషన్‌లో ప్రధానంగా వినిపిస్తానని వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలో పెరుగుతున్న విపరీత కాలుష్య సమస్యను గొంతెత్తి వినిపిస్తానని చెప్పారు. ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గాంధీ కుటుంబీకులపై అక్రమంగా, కక్షపూరితంగా మోడీ సర్కార్ పెట్టినటువంటి నేషనల్ హెరాల్ కేసు గురించి ఈ పార్లమెంటు సెషన్‌లో ఎండగడతానని తెలిపారు. మోడీ సర్కార్ తన స్వలాభం, రాజకీయ లబ్ధి కోసం, కార్పొరేట్ వ్యాపారులకు మేలు చేయడానికి తెచ్చిన కొన్ని బిల్లులపై ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన అటామిక్ ఎనర్జీ బిల్ 2025, హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషన్ ప్రతిపాదనలు, చండీగఢ్ రాజ్యాంగ సవరణ బిల్లులను పార్లమెంటు వేదికగా ఇండియా కూటమి సభ్యులతో కలిసి ప్రతిఘటిస్తామని చెప్పారు. విదేశాంగ విషయాల్లో ట్రంప్ చేసిన ఇండియాపాకిస్థాన్ మధ్యవర్తిత్వ వ్యాఖ్యలు, ఇండియా యునైటెడ్ స్టేట్ ట్రేడ్ చర్చలు, చైనా సంబంధిత అంశాల్లో ప్రభుత్వం నుంచి స్పష్టత తీసుకురావడానికి కృషి చేస్తామని వివరించారు.



## ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/మునగాల:** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మండలం ఇమాంపేట, మునగాల, నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నికల నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, చివ్వేంల, మోతె, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండల్లాలోని 181 గ్రామ పంచాయతీలు, 1628 వార్డు సభ్యులకు నేటి నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 49 నామినేషన్ కేంద్రాలలో రెండో విడత ద్వారా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు.



## పారదర్శకంగా రెండవ విడత నామినేషన్లు

### ప్రక్రియను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/యాదాద్రి/వలిగొండ :** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా రెండవ విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల ఫేస్ II నామినేషన్ల స్వీకరణలో బాగంగా వలిగొండ మండలంలోని పులిగిల్ల క్లస్టర్ పరిధిలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సర్పంచులు, వార్డుల వారీగా వివరాలు క్లుప్తంగా పరిశీలించి నామినేషన్ పత్రాలు తీసుకోవాలన్నారు. నామినేషన్ దాఖలు ప్రక్రియ, హెల్ప్ డెస్క్, సిబ్బంది హాజరు, అభ్యర్థులకు కల్పిస్తున్న సేవలు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి కేంద్రంలో క్రమశిక్షణ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, రిజర్వేషన్లను కల్పించిన వారికి కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన, అభ్యర్థులు కరెంట్ బ్యాంకు ఖాతా సమర్పించాల్సి ఉంటుందని, చెక్ లిస్టులను నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. 100 మీటర్ల దూరం వరకు ఎవ్వరు కూడా గుంపులుగా ఉండకూడదన్నారు. పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి నామినేషన్ల స్వీకరణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. అధికారులందరూ కూడా ఎన్నికల నియమాలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలన్నారు.



# సర్పంచ్ అభ్యర్థి కిడ్నాప్

### నామినేషన్‌ను ఉపసంహరించుకోవాలని బెదిరింపులు

**ప్రజాపక్షం/నల్లగొండ:** జిల్లా రాజకీయాల్లో కలకలం రేపే ఒక దారుణ సంఘటన వెలుగులోకి వచ్చింది. తిప్పర్తి మండలం, ఎల్లమ్మగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాల్సిన మామిడాల యాదగిరి యాదవ్ ని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కిడ్నాప్ చేసి, నామినేషన్ ఉపసంహరించుకోమని అత్యంత పాశవికంగా చిత్రహింసలకు గురిచేసినట్లు బాధితుడు ఆరోపించారు.ఎల్లమ్మగూడెం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న మామిడాల యాదగిరి యాదవ్ ని కాంగ్రెస్ నాయకులు కత్తులతో బెదిరించి కిడ్నాప్ చేశారు. ఈ కిడ్నాప్‌లో గతంలో ఎల్లమ్మగూడెం గ్రామ మాజీ సర్పంచ్ భర్త విజయ్ రెడ్డి హత్య కేసులో నిందితుడైన వూట్కూరి సందీప్ రెడ్డి కూడా పాల్గొన్నట్లు యాదగిరి తెలిపారు.నామినేషన్ ఉపసంహరించుకునే వరకు యాదగిరిని ఊరు రాకుండా, నామినేషన్ వేయకుండా కార్లు మారుస్తూ పలు ప్రాంతాల్లో తిప్పారు. ఈ క్రమంలోనే కిడ్నాపర్లు యాదగిరిపై అమానుషంగా దాడి చేశారని యాదగిరి ఆరోపించారు.అంతేకాక, ఆయన్ను బట్టలు విప్పదీసి నగ్నంగా మార్చి తీవ్రంగా కొట్టారని, పిడిగుద్దులు గుద్ది చుక్కలు చూపించారని తెలిపారు. నీ భార్య నామినేషన్ వేయకుండా ఆపించు, లేదంటే నువ్వు చావడం పక్క అంటూ కిడ్నాపర్లు బెదిరించారని యాదగిరి వెల్లడించారు. కిడ్నాపర్లతో కాంగ్రెస్ నాయకుడు బోళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడారని కూడా ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులు తనను బలవంతంగా కిడ్నాప్ చేశారని యాదగిరి ఆరోపించారు. విడుదలైన తర్వాత జరిగిన సంఘటనపైనా అనుమానం వ్యక్తం చేశారు. కిడ్నాపర్ల చెర నుంచి బయటపడి పోలీసుల వద్దకు రాగా, పోలీసులు తనపై బలవంతపు సంతకాలు చేయించుకున్నారని ఆయన ఆరోపించారు. సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న సమయంలో ఇలాంటి దారుణమైన కిడ్నాప్, చిత్రహింసల ఘటన చోటుచేసుకోవడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. చివరికి కథ సుఖాంతంగా ముగిసింది కిడ్నాపర్లు యాదగిరి రెడ్డిని విడుదల చేశారు. ఈ సందర్భంగా యాదగిరి భార్య నాగలక్ష్మి సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు.





## గోపాల్‌పురం కుమ్మరి సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఆనంద్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని గోపాల్ పురం గ్రామంలో ఆదివారం కుమ్మర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్, తుర్కపల్లి కమిటీ మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికలో తరిగొప్పుల ఆనంద్‌ను గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఇంద్రపాల ఎల్లయ్య, గౌరవ సలహాదారు ఇంద్రపాల నర్సయ్య, లక్ష్మ య్య, ఉపాధ్యక్షుడు ఇంద్రపాల సత్తయ్య, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రపాల ఆంజనేయులు, కోశాధికారిగా ఇంద్రపాల అశోక్, సహాయ కార్యదర్శి ఇంద్రపాల రాజు, కార్య వర్గ సభ్యులు, ఇంద్రపాల ఉపేందర్, తరిగొప్పుల మురళి, ఇంద్రపాల మురళి, బాల్ నర్సింహా, లింగస్వామి, బాను, శ్రీను, భిక్షపతి, వెంకటేష్‌లను ఎన్నుకున్నారు.

## పహిల్వాన్‌పురం కాంగ్రెస్ సర్పంచ్‌గా గెలిపించండి



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలంలోని పహిల్వాన్పురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి గెలిపించాలని బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి కోరారు. ఆదివారం భారీ ర్యాలీతో నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధి కోసం పని చేస్తానని సేవకురాలుగా ఉంటానని ఆమె అన్నారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు కోలాటంతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బద్దం భాగ్యమ్మ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా మేరీ ఏకగ్రీవం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ఎమ్మెల్యే మందుల సామేలు స్వగ్రామమైన ధర్మారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా మేకల మేరీ ఆనంద్‌ను కాంగ్రెస్ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి మేరీ ఆనంద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహాకారంతో గ్రామ అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు అభ్యర్థి ఖరారుతోనే విజయం ఖాయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గోపాలపురం గ్రామశాఖ అధ్యక్షుడిగా అంజయ్య



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకూరి అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం మాజీ సర్పంచ్ శాసనాల నాగసైదయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈడ్పుగంటి సుబ్బారావు, రాష్ట్ర ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, మాజీ ఎంపిపి గూడెపు వీరారెడ్డి సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు చీకూరి అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ దస్తగిరి, నాయకులు యంగల్‌రెడ్డి రాంచంద్రారెడ్డి, బెల్లంకొండ గురువయ్య, కాల్వపెద్ద వెంకటేశ్వరరావు, చీకూరి మల్లికార్జున్, వెలిశెట్టి ఆంజనేయులు, నందిగామ సుందరయ్య, రెమిడాల నర్సింహారావు, నిడిగొండ భూషయ్య, పస్తం హుస్సేన్, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణ వీధి వ్యాపారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నూతన అధ్యక్షుడు బొడ్డుపల్లి ధనుంజయ్ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన పెట్టి వేండర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ప్రభుత్వం సర్వ తీసుకుని తగిన స్థలాలు కేటాయించడంతోపాటు వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొడ్డుపల్లి ధనుంజయ్,ముఖ్య సలహాదారులుగా ఎండి మోహినుద్దీన్,గౌరవ అధ్యక్షులుగా గుమ్మల మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా పద్మనాభుని భరత్ కుమార్, కోశాధికారిగా దామర శీను,ఉపాధ్యక్షులుగా పులిపాటి వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా కర్నాటి నారాయణ,కార్యవర్గ సభ్యులుగా కోటగిరి నరేష్,పల్లా సోమయ్యలు ఎన్నుకున్నారు.

# పలువురు కాంగ్రెస్ నేతలు బిఆర్‌ఎస్‌లో చేరిక



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** స్థానిక సంస్థల ఎన్నికలు ప్రచారం జోరుగా సాగుతున్న వేళ పలువురు కాంగ్రెస్ నేతలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపిటిసితో సహా పలువురు నాయకులు, కార్యకర్తలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గులాబీ గూటికి చేరారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గ పరిధిలోని మఠంపల్లి మండలం హనుమంతులగూడెం, కామంచికుంట తండ గ్రామాలకు చెందిన మాజీ ఎంపిటిసి బొమ్మకంటి నరసింహారావు, బాదావత్ రాంబాబుతో పాటు ఆయా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలను ఆదివారం మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డిలతోపాటు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తిమ్మాపురం కాంగ్రెస్ నాయకులు బిఆర్‌ఎస్‌లో చేరిక**

తుంగతుర్తి నియోజక వర్గం అర్వపల్లి మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మరిపెద్ది శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, బొల్లం వెంకన్న యాదవ్, చామకూరి మహేష్ గౌడ్‌లు బిఆర్‌ఎస్‌లో చేరగా వారికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి గులాబీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొడ్డు సోమరాజు పాల్గొన్నారు.

## భారీగా నామినేషన్లు

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని 28 గ్రామపంచాయతీలకు గాను సర్పంచ్ వార్డు మెంబర్లకు పోటీ చేసేందుకు మండలం వారిగా మూడు రోజులపాటు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది.28 గ్రామపంచాయతీల సర్పంచులకు పోటీ చేసేందుకు 237 నామినేషన్లు దాఖలు కాగా 244 వార్డ నెంబర్ల పోటీకి మండల వ్యాప్తంగా 707 నామినేషన్ దాఖలు అయ్యాయి. సర్పంచ్ అభ్యర్థి పోటీ కోసం అత్యధికంగా చోళ్ళేడు గ్రామంలో 27 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అత్యల్పంగా జక్కల వారి గూడెం గ్రామపంచాయతీకి మూడు నామినేషన్లు దాకలు అయ్యాయి.ఆదివారం మొత్తంగా సర్పంచ్ వార్డ్ మెంబర్ల అభ్యర్థుల నామినేషన్లను అధికారులు పరిశీలించి చెల్లుబాటు అయిన అభ్యర్థుల పేర్లను నామినేషన్ సెంటర్ల వద్దు ఎరుపాటు చేశారు..

## సాయిబాబా గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** గ్రామ సమస్యలపై ప్రజల కోసం రాజీలేని పోరాటం చేసిన బిజెపి అభ్యర్థి మల్లెపాక సాయిబాబాను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీంద్రరావు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో పలు వీధుల గుండా ఇంటింటికి తిరుగుతూ మల్లెపాక సాయిబాబాను గెలిపించాలని కోరుతూ స్థానిక ఓటర్లను ఓటును అభ్యర్థించారు. గ్రామంలో ఉన్న సమస్యలైన నూతన డ్రైనేజీ, నూతన సిసి రోడ్లు, పలు వీధుల్లో వీధి దీపాలు, మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, లింగయ్య, వెంకన్న, రఫిక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఎన్నిక



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం సీపీఐ గ్రామ శాఖ సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. గ్రామ అభివృద్ధి జనహితమే లక్ష్యంగా ఈ సమావేశంలో గ్రామ శాఖ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా బైకనీ రాజును ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యదర్శి రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజల హక్కుల కోసం రైతులు కూలీల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో సామూహిక చైతన్యాన్ని పెంపొందిస్తూ ప్రజా సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు ప్రతి అడుగు ముందుండేలా పని చేస్తానన్నారు. సహాయ కార్యదర్శిగా ఆమనగంటి ఇస్తారీ, శనిగల నరేష్, మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## అభ్యర్థులు తప్పిదాలకు పాల్పడొద్దు



**ప్రజాపక్షం/మునగాల:** రెండో విడత జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆదివారం కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి అకస్మికంగా పరిశీలించారు. నామినేషన్లు వేసేటప్పుడు అభ్యర్థులు ఎలాంటి తప్పిదాలకు పాల్పడకుండా జాగ్రత్తగా నామినేషన్లు వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్లు వేసేటప్పుడు సెక్షన్లు పాటించాలని, గ్రూపులుగా వచ్చి నామినేషన్లు వేయవద్దని అన్నారు. ర్యాలీలకు, సభలకు అనుమతలు తీసుకోవాలని, ఏలాంటి గొడవలకు తావు ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్, ఎంపివో నరేష్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

**ప్రజాపక్షం/హాలియా:** సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేష పూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హాలియా ఎస్.ఐ.సాయి ప్రశాంత్ హెచ్చరించారు.హాలియా పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు,ఫోటోలు సామాజిక మాధ్యమాలలో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. వాట్సాప్,ఫేస్ బుక్,ట్విట్టర్,ఇన్ స్టా గ్రామ్,వంటి సామాజిక మాధ్యమాలలో ఇతరులకు హాని కలిగించొద్దన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని కూచిపూడి గ్రామంలో బిఆర్‌ఎస్ నుంచి ఆర్‌ఎంపి కాసాని వెంకటేశ్వర్లు గౌడ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని జరగబోయే పంచాయితీలలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మందలపు శేషు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మండల కేంద్రంలో భూమండ్ల జయమ్మ శ్రీనువాస్, కాటేపల్లిలో పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్‌లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు గంగాపురం మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ రంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పడమటి రాం రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి, మాజీ వార్డ్ నెంబర్లు గంధమల్ల నరసింహ పాల్గొన్నారు.

## విద్యార్థులకు రగ్గులు పంపిణీ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలోని విద్యార్థినిలు చలికి తీవ్రంగా ఇబ్బందులు పడుతుండడంతో వసతిగృహ సంక్షేమ అధికారి ధీరావత్ రాజాలుబాయి ఆదివారం విద్యార్థినిలకు చలికోట్లు, రగ్గులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని బాగా చదువుకోని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## దైవ చింతనతో ప్రశాంతత



**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రతి ఒక్కరు ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తుల్చమ్మకుంటలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం, అభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం రవీంద్రకుమార్‌ను ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, నాయకులు వల్లపు రెడ్డి, పులిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్

**ప్రజాపక్షం/మోతె :** గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా మండలంలోని తుమ్మగూడెం, నేరేడువాయి, రాఘవాపురం ఎక్స్ రోడ్డుతో పాటు పలు గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం ఉత్సాహభరతి వాతావరణంలో జరిగింది.



# బంగారుగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం !

*** కనకదుర్గమ్మ దేవాలయం నిర్మాణం... అఖిపక్షం కమిటీలో ఏకగ్రీవ తీర్మానం**
*** గుడి నిర్మాణానికి సహకరిస్తా ...సమీనఖాసీం**



**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయితీ సర్పంచ్ తో పాటు 10 వార్డులు లకు ఎన్నికలు లేకుండా ఏకగ్రీవం చేసుకున్నట్లు గ్రామ ప్రజలు అందించిన సమాచారం. బంగారిగడ్డ గ్రామానికి చెందిన ఎండి సమీన ఖాసీంతో పాటు మరో 10మంది సర్పంచ్ బరిలో ఉండుటకు నామినేషన్ ధాఖలు చేశారు. గ్రామంలో ఉన్నటు వంటి అన్ని రాజకీయ పక్షాల నాయకులు అఖిలపక్షం సమావేశం నిర్వహించి గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ దేవాలయంను నూతనంగా నిర్మాణం చేసుకునుటకు గ్రామంలో సర్పంచ్‌కు నామినేషన్ ధాఖలు చేసిన వారిలో ఇవరైన ముందుకు వస్తే వారికి సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేస్తామని అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష కమిటీ తీర్మాణం చేసింది. అదే పిలుపుతో ఆదివారం గ్రామంలో సర్పంచ్ పదవికి నామినేషన్ ధాఖలు చేసిన వారిని పిలిపించి గ్రామంలో కనకదుర్గమ్మ దేవాలయంను కట్టించిన వారికి సర్పంచ్ పదవి ఆఫర్ చేయడంతో ఎండి సమీనఖాసీం ముందుకు రావడంతో సర్పంచ్ కొరకు నామినేషన్ ధాఖలు చేసిన వారు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకొనుటకు ముందుకు వచ్చారు. దీంతో సర్పంచ్ పదవి ఎండి సమీనాఖాసీంకు ఏకగ్రీవం అవుతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.ఉప సర్పంచ్ ,వార్డు లకు కూడా డిసెంబర్3వ తేదీలోపు ఏకగ్రీవంగా చేసుకొని మండలంలోనే బంగారిగడ్డ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ముందు వరుసలో ఉంచుకుంటామని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బిసి బిడ్డ యాదగిరిని కిడ్నాప్ చేసిన వారిని శిక్షించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లాకు చెందిన బీసీ బిడ్డ యాదగిరియాదవ్‌ను సర్పంచ్‌గా పోటీ చేయవద్దని కిడ్నాప్ చేసి తీవ్రంగా కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బీసీలు సర్పంచ్‌లు కాకుండా అగ్రకులానికి చెందిన వారు బెదిరింపులకు గురి చేస్తూ దాడులు చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం, ఎల్లమ్మగూడెం గ్రామానికి చెందిన బీసీ సామాజికవర్గమైన మామిడి నాగలక్ష్మీ, భర్త యాదగిరియాదవ్ సర్పంచ్‌గా పోటీ చేయవద్దని అగ్రకులానికి కోమటిరెడ్డి అనుచరులు అయినబోల్ల వెంకట్ రెడ్డి, ఉట్కూరి సందీప్‌రెడ్డిలు మా మీదే నామినేషన్ వేస్తా అంటూ యాదగిరియాదవ్‌ను కిడ్నాప్ చేసి కత్తితో దాడి చేసి దారుణంగా కొట్టారని, కాంగ్రెస్ పార్టీ ఓ వైపు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అంటూ మరోవైపు బీసీ అభ్యర్థిని నామినేషన్ వేయనీయకుండా కొట్టడం దారుణమన్నారు. వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రశ్నించే హక్కుతో అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే ప్రశ్నించే హక్కుతోపాటు నిజాయితీగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మిర్యాలగూడ మండలం కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అందుగుల నాగమ్మ సైదులు తెలిపారు. ఆదివారం నామినేషన్ సమర్పించిన ఆమె మాట్లాడుతూ తాత్కాలికమైన ప్రలోభాలకు లొంగకుండా మద్యానికి, డబ్బుకు బానిసలు కాకుండా ప్రజలు నిజాయితీతో తనను గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ఐదేళ్ల పదవీకాలంలో రెండుసార్లు ప్రజాభిప్రాయ సేకరణను చేడప్తానని అంతేకాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల వివరాలను ఎప్పటికప్పుడు బహిరంగంగా ప్రకటించడంతోపాటు కరపత్రాల ద్వారా ప్రజలకు అందిస్తానని హామి ఇస్తున్నానని అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతితో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకోని గ్రామ అభ్యుదయం కోసం ఇచ్చిన పదవీకాలాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇలాంటి ప్రలోభాలకు లొంగకుండా తనను గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

## మా ఓటును డబ్బుకు మద్యానికి అమ్ముకోము




**ప్రజాపక్షం/మర్రిగూడ:** మేటి చందాపురం గ్రామ పంచాయతీలో పగిళ్ల రామచంద్రం దంపతులు ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారి ప్రహరి గోడకు మా ఓటును డబ్బుకు మద్యానికి అమ్ముకోము అని హెచ్చరిక బోర్డు వ్రాసి పెట్టారు.పోటీ చేసే అభ్యర్థులు వారింటికి రాగానేహెచ్చరిక బోర్డు చదివి ఇంట్లోకి వెళ్లాలని బోడు రాసి పెట్టారు మేటి చందాపురం.గ్రామ ప్రజలకు కనువిప్పు కలగాలని మన ఓట్లను 500 కు 1000. రూపాయలకు బిర్యానీకి ఓటును అమ్ముకోవద్దని మన ఓటు. మన ఇష్టం. మన గ్రామ ఓటర్స్ అందరూ ఆలోచించి మాలాగనే ఉండాలని పగిళ్ల రామచంద్రం జ్యోతి దంపతులు అన్నారు ఆ దంపతులను మేటి చందాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఏర్పుల యాదయ్య ఏరుకొండ అబ్బాయిలు వారినిసాల్వాలతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జోగు గణేష్ లపైంగి సాయి గుయ్యని రాములు బొల్లోజు రామాచారి మాడుగుల సాయి పగిళ్ల కవిత సరిత ఎల్లయ్య యాదయ్య పాల్గొని సన్మానించడం జరిగింది.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసే సమయంలో ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పోచంపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే.భాస్కర్ రెడ్డి కోరారు. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నందున ఆయన శనివారం ఒక ప్రకటనలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పలు సూచనలు చేశారు. మండల పరిధిలో గల గ్రామ పంచాయతీ ఎలెక్షన్‌లకు రేపటి వరకు జరిగే నామినేషన్లలో సర్పంచ్, వార్డ్ మెంబర్ లుగా పోటీ చేయు అభ్యర్డులు ఎవరైనా వారితో పాటుగా మరో ఇద్దరు వ్యక్తులను మాత్రమే రిటర్నింగ్ ఆఫీసర్ వద్దకు వెళ్ళుటకు అనుమతి ఉన్నట్లుగా అంతకంటే ఎక్కువ మంది వెళ్ళుటకు వీలుకాదనీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఎంసిసి అమల్లో ఉన్నందున ఎక్కడికక్కడ వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు యంత్రాంగం పూర్తిగా నిమగ్నమైనట్లు తెలిపారు.

## రాజేష్ మృతికి కారకులపై చర్యలు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణ గాంధీనగర్‌కు చెందిన కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సి.ఐ చర్యలు తీసుకోవాలని ఆదివారం మృతురాలి తల్లి లలితమ్మ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డికి లిఖిత పూర్వక పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రూరల్ సి.ఐ నాలుగు రోజుల పాటు తన స్టేషన్‌లో రాజేష్‌ను చిత్రహింసలకు గురి చేశారని కనీసం తల్లిని సైతం కలువకుండా కోర్టుకు హాజరు పరచి మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులకు సమస్యను విన్నవించుతామని డిఎస్‌పి వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా॥ గోవిందు, నరేష్ మాదిగ, డా॥ సోమశేఖర్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు డా॥ కోమ్ము శేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఏపూరి రాజు, కొండపల్లి ఆంజనేయులు, ఎలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్, యాతాకుల రాజయ్య, బొజ్జ సైదులు, ఎర్ర వీరస్వామి, చింత వినయ్, ఏపూరి సత్యనారాయణ, బచ్చలకూరి వెంకన్నలు పాల్గొన్నారు.

## ఇండికా క్విజ్‌లో సత్తచాటిన తేజ విద్యార్థుల




**ప్రజాపక్షం/కోదాడ:** హైద్రాబాద్ నగరంలో ఆదివారం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ , ఇండస్ట్రీ ఆడిటోరియంలో నెక్సన్ కంపేని వారు రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధి కోమరబండకు చెందిన తేజ విద్యాలయ 9వ తరగతి విద్యార్థులు ధరావత్ నితీష్‌రాజ్, ఎస్‌కె అఫ్నాన్‌లు నాలువ స్థానం సాధించిన్నట్లు ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నెక్సన్ కంపేనీ వారు నిర్వహించిన ఇండికా క్విజ్ పోటీలకు రాష్ట్ర నలువైపుల నుండి 102 పాఠశాలల నుండి 412 జట్లు పాల్గొన్నాయి. విద్యార్థులకు భారతదేశ సంస్కృతి, సంప్రదాయం, ఆటలు, కళలు, వినోదం మీద అవగాహన కలిగించేదుకు పోటీలను నిర్వహిస్తున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు విజేతలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## నేడే కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విద్యావంతురాలు, చదువుకున్న వారిని ఆశీర్వదించి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. రాపోలు సహజను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమంలో

# దేవాలయ ప్రతిష్టను దెబ్బతీయొద్దు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తప్పుడు నిరాధార వార్తలతో దేవాలయ ప్రతిష్టను దెబ్బతీయవద్దని శ్రీరామలింగేశ్వర దేవాలయ ధర్మకర్తలి చైర్మన్ అనంతుల గణేష్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీరామలింగేశ్వ దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు, మూడు రోజులుగా సోషల్‌మీడియాలో దేవాలయ ప్రతిష్టను దెబ్బతీసేలా, మహిళా భక్తులను అగౌరవ పరిచేలా దుష్ప్రచారాన్ని ఖండించారు. సుబ్రహ్మణ్యషష్ఠి సందర్భంగా దేవాలయంలోని ఉత్సవ మూర్తులతో ఊరేగింపు చేస్తున్న క్రమంలో డిజె సౌండ్ పెట్టే అతను ఆల్‌మిక్స్ సాంగ్స్‌లో భాగంగా ఒక డిజె పాటకు అయ్యగారు నృత్యం చేయడంపై చర్చ జరగడం సరైందికాదన్నారు. భక్తి పారవశ్యంలో ఉన్న అయ్యగారు ఆ పాటకు కూడా నృత్యం వేశాడనడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. ఇటువంటి దుష్ప్రచారం ద్వారా మహిళా భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ తాను 11 సంవత్సరాలుగా శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహిస్తూ దేవాలయ అభివృద్ధికి పాటుపడుతున్నాని చెప్పారు. ఏ రోజు కూడా ఎటువంటి రిమార్కు లేకుండా భక్తులకు సేవలందించానన్నారు. నాపై తాంత్రిక పూజలు చేస్తున్నారని చెప్పే ఆరోపణలన్ని నిరాధారమైనవని ఒకవేళ నిజమైతే ఆధారాలు చూపించి ప్రశ్నించాలని తమ పత్రికలలో ప్రచురించుకోవాలని అన్నారు. కాని నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో దేవాలయ ధర్మకర్తలు సందీప్ కుమార్, వాసా కృష్ణ, ప్రభాకర్ రావు, భరత్, నాగేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ట్రస్మా పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ట్రస్మా పట్టణ జనరల్ బాడీ సమావేశం ఆదివారం నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లి లో గల విపస్య స్కూల్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ పట్టణ అధ్యక్షుడు పోలోజు నాగేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర కోశాధికారి పట్టోల్ల రాఘవేంద్ర రెడ్డి , జిల్లా అధ్యక్షుడు ముక్కముల రామ్‌మోహన్ ఆధ్వర్యంలో పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవ సభ్యుల మద్దతుతో,నూతన పట్టణ అధ్యక్షుడిగానింబారి రమేష్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా,మహ్మద్ ఫయాజ్ ట్రెజరర్‌గామదాను భరన్ గౌరవ అధ్యక్షుడుగా మాసిన జానా రెడ్డి మిగతా కార్యవర్గ సభ్యలనూ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యవహర్తలు జి. సత్యనారాయణ రెడ్డి , ఏ. శ్యామ్ సుందర్ రెడ్డి , విష్ణు వర్ధన్ రెడ్డి, యాదయ్య, జోసెఫ్, పట్టణం లోని వివిధ పాఠశాలల వ్యవహర్తలు పాల్గొన్నారు.

# కోదాడలో పోచంపల్లి ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రాష్ట్రవ్యాప్తంగా తన బ్యాంక్ శాఖలను విస్తరించాలని లక్ష్యంతో పనిచేస్తున్న పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కోదాడలో 19వ బ్రాంచ్ రేపు ప్రారంభిస్తున్నట్లు ఆ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఉత్తమ జాతీయ అవార్డులతో పాటు ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తూ బ్యాంకింగ్ రంగంలో అగ్రగామిగా రాణిస్తున్న తమ బ్యాంకు ప్రజలకు మరింత చేరువగా అయ్యేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా




## శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి

**ప్రజాపక్షం/కల్లూరు:** ఎమ్మెల్యే ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి అన్నారు. కల్లూరు లోని మార్కెట్ యార్డ్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కమిటీ విస్తృత విస్తృత స్థాయి సమావేశం షేక్ రంజాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మొదటిగా కొత్త బస్టాండ్ నుంచి మార్కెట్ కమిటీ వరకు భారీ ర్యాలీ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలతో ర్యాలీ జరిగింది .అనంతరం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఉపాధ్యాయులు స్నేహభావం, ఆదర్శనీయం, కలిగి ఉంటారని భావితరాలకు విద్యార్థులను మార్గదర్శకులుగా తీర్చిదిద్దుతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేందుకు తయారు చేస్తున్నారని ఉపాధ్యాయుల శ్రమ గుర్తించ తగినదని అన్నారు. ఉపాధ్యాయుల్లో నూతనంగా ప్రవేశపెట్టిన కుటుంబ సంక్షేమ నిధి ఎంతో ఉపయోగకారిగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలు గడుస్తున్నా హామీలు నెరవేర్చడంలో విఫలమైందని విశ్రాంత ఉపాధ్యాయుల బకాయిలు పెండింగ్ బిల్లులు, పెండింగ్ డిఏలు, పిఆర్సి సాధనకు, ఆరోగ్య కార్డులు, సిపిఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని కోరారు. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ టెట్ రద్దుకు పోరాటంకు యుటిఎఫ్ సిద్ధం కావాలని ఉపాధ్యాయ సంఘాన్ని కోరింది. ఈ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి వందలాదిమంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు కార్యదర్శి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు సోమ్లా నాయక్ తో పాటు తదితరులు జిల్లాస్థాయి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మృతి చెందిన ఉపాధ్యాయుల చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తూ ఓదార్పును ధైర్యాన్నిస్తూ వారి కుటుంబాలకు అండగా ఉంటామని సభలో ఉపాధ్యాయ సంఘం పేర్కొంది.

# జమలాపురం సర్పంచ్‌గా తుళ్లూరి నిర్మలకుమారి ఏకగ్రీవం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామ సర్పంచ్‌గా ఖమ్మం కేఎస్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరి కోటేశ్వరరావు సతీమణి నిర్మలకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జమలాపురం గ్రామపంచాయతీ ఓజి జనరల్ కావడంతో గ్రామానికి వారు చేసిన అభివృద్ధి పనులను, సహాయ సహకారాలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులంతా ఖమ్మం వెళ్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీరే పోటీ చేయాలని ఏక కంఠంతో అనడంతో ఖమ్మం కేఎస్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి నిర్మలకుమారి సర్పంచ్‌గా నామినేషన్ వేయగా ఏకగ్రీవంగా ఎన్నిక కావటం జరిగింది. జమలాపురం గ్రామానికి చెందిన నిర్మలకుమారి తాత ముల్పూరి వెంకటరత్నం(బుల్లయ్య) గ్రామ సమస్యలపై స్పందిస్తూ స్వర్గీయ శీలం సిద్ధారెడ్డి ఆనంగ శిష్యుడిగా గ్రామంలో ఏ సమస్య వచ్చిన బుల్లయ్య ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతుందని నమ్మకాన్ని కల్పించి గ్రామాన్ని ఒక తాటిపై నిలిపాడు. ఆయన బాటలోనే ఆయన కుమారుడు నిర్మలకుమారి తండ్రి జగపతిరావు(పటేల్ ) కూడా మొదటి నుండి తండ్రి అడుగుజాడల్లో గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. పటేలుగా అనంతరం విఆర్‌ఎగా మండలంలో సేవలు అందిస్తూ గ్రామ అభివృద్ధిపై స్పందించే వారు. మొదటి నుండి కూడా గ్రామ ప్రజా ప్రతినిధిగా పనిచేయాలని కోరిక బలంగా ఉండేది. ఎలాగైనా గ్రామపంచాయతీ తమ ఆధీనంలో ఉండే విధంగా గ్రామస్తుల మద్దతు కూడగట్టుకున్నారు. 2010గ్రామపంచాయతీ ఎన్నికల్లో జమలాపురం గ్రామపంచాయతీ ఎస్సీ రిజర్వుడు కావడంతో మువ్వ స్వప్నకుమారిని తమ వర్గం నుండి సర్పంచ్‌గా ఎన్నిక చేసుకుని తన సోదరుని కుమారుడు మూల్పూరి శ్రీనివాసరావు ఉపసర్పంచ్‌గా ఎన్నుకుని గ్రామపంచాయతీపై తన ముద్రను వేసుకున్నారు. అనుకోకుండా అనారోగ్య కారణాలతో నిర్మలకుమారి తండ్రి జగపతిరావు మృతి చెందారు. 2020 గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ జనరల్ మహిళ కావడంతో మూల్పూరి శ్రీనివాసరావు సతీమణి మూల్పూరి స్వప్న అన్ని పార్టీ మద్దతుతో విజయం సాధించారు. మరల ఈ ఎన్నికల్లో జమలాపురం ఓసి జనరల్ కావడంతో ప్రజల అభిష్టం మేరకు తుళ్లూరి నిర్మలాకుమారి నామినేషన్ వేయగా గ్రామప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన నిర్మలకుమారి మాట్లాడుతూ జమలాపురం గ్రామ అభివృద్ధికి తనవంతుగా పాటుపడుతానని హామీ ఇచ్చారు.

# కేంద్రాలను పరిశీలించి జిల్లా పరిశీలకులు



**ప్రజాపక్షం/మోతె :** మండల పరిధిలోని మామిళ్ళగూడెం, మోతె నామినేషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ పరిశీలించిన అనంతరం మండల అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ సెంటర్లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి టి ఆంజనేయులు, తహశీల్దార్ యం వెంకన్న, ఆయా గ్రామాల కార్యదర్శులు సంపత్, రేణుక, మౌనిక, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

# మిర్యాలగూడ మండలంలో 21 నామినేషన్లు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలో 46 గ్రామపంచాయతీలకు గాను మొదటిరోజు 21 మంది అభ్యర్థులు సర్పంచ్‌గా నామినేషన్లు దాఖలు చేయగా 394 వార్డులకు గాను 24 మంది నామినేషన్లు దాఖలు చేసినటు ఎంపీడీవో శేషగిరిశర్మ తెలిపారు. కాగా యాద్గార్‌పల్లి క్లస్టర్ పరిధిలో మూడు గ్రామపంచాయతీలు, వాటర్‌ట్యాంక్ తండా క్లస్టర్ పరిధిలో నాలుగు గ్రామపంచాయతీలు, ఐలాపురం క్లస్టర్ పరిధిలో మూడు గ్రామపంచాయతీలు ఉండగా సర్పంచ్ అభ్యర్థులుగా ఎవరూ నామినేషన్ దాఖల చేయలేదు.

# వృద్ధులకు,భిక్షాటకులకు దుప్పట్లు పంపిణీ



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** సాయం చేద్దాం వెలుగునిద్దాం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలో ఉన్నటువంటి అనాథాశ్రమాలు వృద్ధాశ్రమాలు వికలాంగులు భిక్షాటకులు దాదాపుగా 300 మందికి 20వేల రూపాయల విలువ గల దుప్పట్ల ను నల్లగొం డ డిఎస్పి శివరామిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయం చేద్దాం వెలుగునిద్దాం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాదాగోని రాకేష్ గౌడ్ వైస్ చైర్మన్ భూతరాజు శంకర్ ఆర్గనైజర్ రేఖల దిలీప్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బంగారి రవి,నజీర్ మహేష్ శివ గణేష్ సతీష్ సైదులు ప్రవీణ్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అలజడికి, అల్లర్లకు అవకాశం లేదు



**ప్రజాపక్షం/మోతె :** పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో అలజడికి అల్లర్లకు అవకాశం లేదని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆదివారం మండల కేంద్రంలో రౌడీషీటర్లను తహశీల్దార్ యం వెంకన్న ఎదుట బైండోవర్ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఎలాంటి ఘర్షణలకు పాల్పడిన రూ.2లక్షల జరిమాన విధించడం జరుగుతుందని హెచ్చరించారు. సుమారు 40 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎస్ఐ టి అజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొదలైన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ఈనెల 30 నుండి డిసెంబర్ 2 వరకు నామినేషన్ వేసేందుకు అధికారులు మం డల వ్యాప్తంగా 8 నామినేషన్ సెంటర్లను ఏర్పా టు చేసిందని ఇన్చార్జి ఎంపీడీవో బిక్షమయ్య తెలిపారు, ఆదివారం తిరుమలగిరి మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీల సర్పంచ్ ల పోటీ కోసం 26 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 288 మంది గ్రామ వార్డు మెంబర్ పోటీ కోసం మొత్తంగా17 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు అయ్యాయి, నామినేషన్ సెంటర్ల వద్ద ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి షాగం పద్మ , పెద్దిరెడ్డి తొలి నామినేషన్ పత్రాన్ని అధికారులకు దాఖలు చేశారు.